# స్వాతి చినుకులు

## 555 నానీలు



శ్రీమతి A. రాజ్యలక్ష్మి

## నానీలు

రాయడమొక్కటే
చాలదు.. గ్రంథ
రూపమివ్వటానికి
ముద్రణా కౌశల్యమూ..

పెళ్లయ్యాక విరాట్టు..
పరుగుల.. సామ్రాట్టు
ఆంధ్ర జేజమ్మ
క్రికెట్టు కింటి లక్ష్మీ

కోమలి తెలుసుకొను
ప్రేమ.. కొంత లేటుగా
లేత ప్రాయపు
వనిత పాట్లు

వాలెంటైన్స్ మన
వాకిట నిలువ
శకుంతల శశిరేఖ
విస్తు పోయారో

వాత్సల్యం కరుణ
ఒకటి కాదు
ఒకటి కన్న ప్రేమ
రెండు వెన్న మనసు

ఈ పూల ప్రణాళిక
యువత జేగంట
విచ్చినవి మూడైన
మొగ్గలో క్యూలో

ఎక్కాల్సిన రైలు
ఇప్పటికింకా గంటే లేటు
ఆరుద్ర గారి
జ్యోష్యం తప్పు

ప్లాటుఫారం మీద
మనకే వీర మోజు
రైలెప్పుడూ
ఇదో వచ్చే.. అదో పోయే

రైలు ఎక్కడం
దిగడం క్షణాల్లో పని
అంతలా గంటలు
పరుగెత్తించినా

పిచ్చి రైలుకెప్పుడూ
పరుగులే
ఎవరి నీ కలవదు
ఏ ఊరూ చేరదు

మన జేబులో
డబ్బులన్ని బ్యాంకుల్లో
దేశంలో బ్యాంకులన్ని
వ్యాపారి జేబులో

పూల గుత్తి చూడ
బహు ముచ్చటాయే
భూమి తల్లిది ఎంత
పెద్ద మనసో

ఎర్ర మిరప కాయ
ఎంత సొగసు
తానే వచ్చినా
మనకే ముచ్చటేసే

కూనలమ్మకు
ఎంత గొప్ప.. సౌభాగ్యమో
ఆరుద్ర స్పష్టపరచే
ఆంధ్ర మాట

'బ్రూటు కేసిన వోటు
బురదలో గిరవాటు
మనకు తెచ్చును చేటు
ఓ ఓటరమ్మ'

మరో కేసు మరో స్టోరీ
ఛానెళ్ల పండగ
శ్రోతలు బందీలు
పాపం శ్రీదేవి

ఛానెళ్లకు శ్రీదేవి మీదో
నిజం మీదో
శ్రద్ధ లేదు. వాటి రంది
'మేమే ముందు'

రంగు రూపం లావణ్యం
ఆయువు... సహజం
ప్రతి పూవు అందమే
పుష్ప విలాసం

శ్రీదేవి ఈసడించి
చెప్పు.. కాముకుడా
శవం లోను పెదాలు
నడుమా చూసా

నీ కన్నీటి రుచి
నీకు మాత్రమే ఉప్పు...
దోసిళ్ల కన్నీళ్ల
ద్రోహుల్ని ముంచేయి

‘నా’ ‘నీ’ అన్న
భేదాలు ఛేదించి ‘మన’
మాటల్లో సఖ్యతే..
సల్లాపాల సరదా..

అందాల హంస పడవ
అందె..ఆరో వంద
సహృదయాల
నెమలి నాట్యమే

రాజకీయాన ‘జనతా’కు
కొత్త చిరునామా
రాష్ట్రాలెన్నో
బీజేపీ అడ్డా

త్రిపుర నాగలాండ్లలో
కమలోదయం
వామఎరుపా
మిగిలే సాయంసంధ్యా?

పోయే పొచే.. కాంగ్రెసు
చాప చింకి చదరాయే
డాం ఇట్
కథ అడ్డం తిరిగింది

పార్టీ ఓటమి
పగిలె విగ్రహం
ఓడినదీ సిద్ధాంతం
విరిగిందో జ్ఞాపిక

వామవాదము
రష్యాలో..కనుమరుగు
మనమెప్పుడూ
ఓ తరం వెనుకే

పార్టీలు తప్పు
కుంటున్నాయి.రాహుల్
సహకారం.యువతను
గెలిపిస్తున్నాడు

కాంగ్రెసు బీటలు
బారింది. ఆ గోడ
పగులల్లో బీజేపీవే
రావి మొక్కలు..

పార్టీ పొత్తులు
షా గమ్మత్తులు
పాచికల వల
పదవుల నజరానా

ప్రజలు అసహాయులు
ఆ పార్టీ ఈ పార్టీ
ఏ పార్టీయైనా
స్కాము సునామిలే

మనందరి..డబ్బు
బాంకులో బాంకులన్ని
వ్యాపారి జేబుల్లో
గొలుసు పంపిణీ

ఏడుస్తూ రాజీనామా
వుండండి అంటారేమో
అన్న దొంగాశ
తెలుగు తేజాలు

ఇంత పాకులాట
ఆంధ్ర తేజమా
ఆశ ధూర్తమా
శకుని బేరమా

కొత్త నోట్ల గొప్ప
దేశ కళా చిహ్నాలు
ప్రతి ముందడుగు
సువర్ణావకాశం

ఆరుద్రా శ్రీశ్రీ నండూరి
కృష్ణ శాస్త్రి భావాలతో
అబ్బుర పర్చే
ఆధునికం

ఊర్వశి కిన్నెరసాని
ఎంకి లా..ఎందరో..
ఊహా కన్యల
సాహిత్య లతిక

గిరీశం ధర్మారావు
రంగనాధం గిరిక
సమాజానికి
నిలువుటద్దాలే

అసెంబ్లీ పద్దతి
పార్టీల పరపతి
జారు..నైతిక స్థాయి
నేటి పోకడ

మావిళ్ల..మీద
మనకెంత క్రేజు
ముద్దు చూడ.. గలిగే
మరి మాధుర్యమెంతో

మన దేశమంటే
మట్టి కాదోయ్
ఘన..దేశమంటే
మనుషులోయ్.

సొంత పనులను
సుంత..మాని..ఉత్సవాల
నదెంత చూసిన
వచ్చేదేముంది

భాషంటే ఉచ్ఛారణే
ఖగ ను కగ మంటే
త్యాగయ్య "నా జాలి"
పై/ క్రై ..కన్నీళ్ళే

చైతన్య హస్త
తాంబూలానికి
వేరూనించి చేయిచ్చే
పృధ్వి సౌజన్యం

మట్టికి చేయిచ్చి
తట్టి తాకితే
పిడికిట వేళ్ళ పట్టె
పుడమీమాత
పచ్చనాకుల మధ్య

పదాల కూర్పు
కవిత్వమైతే
సంపాదకీయమూ
లక్షణయుక్త..సాహిత్యమే

గణితం
భోధించగలము
సాహిత్యం కళలు మరి
సర్వదా..అధ్యయనమే

సామాజిక దృక్పథాన
'సంస్కర్త హృదయా'న
'సరళ'ల
కెప్పుడూ విజయం

ఆధునిక స్త్రీల
మనసుకు  అద్దం పట్టిన
మేటి సంస్కర్త
యుగ ప్రవక్త

చెట్టేంత మొరటో
పూవంత ముచ్చట
గొబ్బెమ్మ లాగొకటి
పూల బుట్ట లాగ...

సినిమాల చివరికి
రాజీ పడి పాట పాడ
బతుకానే
ఓ బొమ్మరిల్లు

అన్నింట్లో ఉన్నారట
బీడిల రౌడీలు .
కవిత్వానా...
ఘరానా..కవిరౌడీలూ

మానవత్వముండగా
తట్టి లేప
మనిషి దొరకక పోడు
మనసునందు

కస్తూరి జింక
కదలి .. వెతుకుతూ
తా..అల్లలాడెను
కస్తూరి కోసమై

బాబే నిధి
రాష్ట్రపు పెన్నిధి
వార్ని మించే సన్నిధి
మనకు.. వేరేమున్నది

విరిసే ముందు సన్నాహం
పూరించి కవ్వించి
పురి విప్పే ఒయ్యారము
చూసేద్దాం

బ్రావో మ్యాజిక్
చెన్నై లో నవ్వులు
కొన్ని బంతుల్లో.. రన్నులు
మనిషి గెలుపు

ఆట లో గణితం
లెక్క చాణక్యం
ఐపిఎల్ భారత కేతనం
ఆవిష్కరణ

పసుపు గెలుపు
నీలాల ఓటమి
శుభారంభం టైయా?
సూపర్ ఓవర్..మిస్సు

ఆదర్శపు కోక కట్టి
ఆశల రవికేసుకుంటే
అతివ
సాధికారతే

తప్పు ఎత్తిచూప
తా తప్పై..దారి
తప్పి బురద లోకి
జారుతూ జార్చడమే

ఆకర్షణ మోజు
సినీ మాయ లేడి
సులభ సంపద
సర్వం పూర్ణం సున్నా యే

స్త్రీ దేహాన్ని..
తనే కించ పర్చి.
సాధికారత వొద్దంటే..
సానుభూతి చే జారు

మహిళ ఓటమా
మ ృగత్వ..పరాకాష్టా
మీడియా దౌర్భాగ్యం
ఛానళ్లు 'న్యూడు'

సజీవ శిల్పాలు
నగ్న సత్యాలను
నడి వీధి విప్పి చెప్తే
అస్సలు వినం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Swati+Chinukulu**

* * *